Reg No. M. 3152.

# జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 5 సంచిక 21. | నెల్లూరు - 1-2-35 - శుక్రవారము. | సం॥చందా 4-0-0.

## కొఱడా దెబ్బలు.

(విమర్శకుడు)

బొబ్బిలిరాయుడు చిత్తూరు జిల్లా బోర్డు మీటింగులో పోటీకై బి. ఆర్. రెడ్డిగారికి పోటీగా జస్టిసు క్యాండు చేయుట నిర్ణయిస్తాడట! ఇది రెండవ దెబ్బ. ఇదీమాత్రం క్రొత్త గవర్నరుగారికి బొబ్బిలివారి యందుండే ఒక్క పెరసెంటు నమ్మకం గూడా కలిగి పోతుందని కర్నూరం మాదిరి. తిరుపతివారు ఈమాత్రైనా కాంగ్రెసు క్యాండుచేటు కు ఎదురు తిరుగలని వాయూబా.

* * *

చిత్తూరులో రెడ్డిగారు నిలస్తారన్నమాట వినడం తోటే నాయుడుగార్ని గెల్పోయిన జమీన్ రైతులకు గుండె నిబ్బరం గలిగింది. బొబ్బిలివార గుండె తటతట కొట్టుకుంటున్నది. అసెంబ్లీలో రెడ్డిగారి రంకె విన్నప్పుడైనా తాను పీల్చి పిప్పిచేసే రు 3౮ లు శిస్తు యిచ్చుకొని "అల్లా దేముడో" అని అంగలార్చే బొబ్బిలి రైతుల రోదనధ్వని చెవి కెక్కుతుందేమో?

* * *

కాంగ్రెసువారు రేపు శాసనసభలో రొమ్ము మీద గూర్చొని గుద్దేవారు వినేదానికంటే "బాబో దేవరో" అని తమ రైతులుకాళ్లు బట్టుకునే టప్పుడే వింటే ఎంతగౌరవాధిక్యతలు గలిగేవి ఈ జమీందారులకు. అధమలోక్క గవర్న మెంటు రైతులతోపాటు కేట్లుసవరించమని, హైకోర్టు కొండినప్పుడు శిస్తు రిమీషన్ యివ్వమని,అడవుల, కంచెలలో రైతుల అనాదిసత్వాల కాపాడమని నమస్కరిస్తుంటే ఇదేనా సామ్యవాదం, ఇదేనా మధ్యవర్తులు పెట్టెకలహం, పానీ రంగ నాయకుల వంటి తీవ్రవాదులకోర్కెలు మన్నించ రాని వంటున్నారు గదా? స్వర్గీయనాయుడు గారి జస్టీసుమిత్రవాద కోర్కెలనైనా అంగీకరించి అములు పరస్తామన్నారా? మా జమీందార్లకి దుర్భేధమునిపంథా రాజేగానూరిమెన పెంపినంతై నా వదులుకోనటం, కాలచక్రమే వవరించాలె నిమ్మన్నచోలు రైతులంఓపిక బట్టుకొంటే.

* * *

మనపాములపాటి సొదరిగారు మాత్రం తన చేతైనంతవరకు శాసనసభలో రైతులుఖాన్ని తీర్చుకొన్నందుకు అభినందిస్తాం, ఏమాట్లే అయితే ఏంగాని. ఒక్కమాట. గుంటూరు జిల్లా ఈతము క్కల మదనూరు, రాజుపాలెం గ్రామాలలో య 1కి రు 80 లు శిస్తు భరించలేకున్నారు. ప్రక్క కొత్తపట్నం మాదిరి రు 1-3-0 లు నిర్ణయించ

స్వతి సమక్షమున ఎదురైనప్పుడు మాట మాట గూడ ప్రస్తావిస్తే ఏం సమాధానం చెపుతాడో వెంకటగిరి సంస్థాన యువరాజన్యుడు. కనుక ముంటుందా మా చౌదరిభాయి గారికి వీరు గూడా రేపు మీ గుంటూరు ఓటర్లే నర్పోయి.

* * *

జమీన్ రైతులు ఇటు ప్రభుత్వానికి, అటు జమీన్దారుకు జవాబుదారీలేని బిడ్డలైనారు. రు 1690-5-4 లు శిస్తు రిమీషన్ గవర్న మెంటు రైతులకన్నారే( ప్రభుత్వం అంగీకరించినా అంగీకరించకున్నా) ఈజమీన్ రైతుల మాటో? అటు మన్నాయకు, ఇటు పాములపాటి గార్లు తెచ్చిన బిల్లులు రెండు వేరుగానే ఉన్నాయి. భూములు మిత్రులు పోయినా ముందొచ్చె కాలానికి గం పంత ఆశతో జీవించి ఉన్నారు జమీన్ రైతులు అజ్ఞాతవాస పాండవుల మాదిరి.

* * *

## రైతులారా కండ్లు విప్పి చూడండి.

శిస్తు రిమీషన్ కు వ్యతిరేకులు

ఆంధ్రులు.

సర్ కె. వి. రెడ్డి నాయుడుగారు

బొబ్బిలి రాజాగారు.

(తక్కిన మంత్రివర్గము.)

భాస్కోజీ రావుగారు.

డి. కృష్ణమూర్తి గారు.

పింజల సుబ్రహ్మణ్యం శెట్టిగారు

(సమదర్శిని పత్రికాధిపతి)

వెంకటగిరి మహారాజాగారు.

గానాల రామమూర్తిగారు.

వెంకటగిరి కుమారరాజాగారు యూహ్యాలి సాహెబుగారు మొగంతప్పించారు.

## ఓ కుమార రాజాగారూ!

త్రామెప్పుడయినా తూర్పు కనుపూరు చూచినారాప్రభో! ఎ 1కి రు 20/- లు శిస్తుయిచ్చుకోలేక, బక్కంగాం కాల్వప్రక్కనమానవులు దర్శించడానికి వీలులేని సహారా యెడారివంటి ప్రదేశంలో మితిలేని దోమలబాధలేగాక మీయుద్యోగులనేజోరీగలు పీల్చేరక్తంతో నిస్త్రాణులై చలిజ్వరాలతో తిన తిండిలేక నిత్యవస్తులతో, ఏకచక్రపుర పౌరులు మాదిరి దినగండం నూరేళ్లాయుస్సుతో కొంపలేక గోడలేక చెట్టు గుడిసెల్లో నివశించే అమానవుల ఆక్రందనం ఒకమాటు దర్శిస్తారా ప్రభో? ఇవి తమ వెంకటగిరి యెస్టేటులోనిదే!

—స్వయంగా చూచినరైతు.

వైస్ రాయిగారి తే 24 ది ఉపన్యాసంలో హిందూదేశ ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొటానికి ప్రభుత్వంవారు చక్కెర కర్మగారాల ప్రోత్సహింపడం, రైతు పరిశ్రమ, మార్కెటింగు పద్ధతుల్ను గూర్చి చెప్పారే గాని కొంపలు కూలిపోతున్నయి బాబో అని రైతులు గగ్గోలు పెట్టే సయాం విద్యా బిగుసలని గూర్చి ఒక్క ముక్కైనా పలికారా? పోను వారి వారి దేశ లాభాలు వారు చూచుకుంటారు గాని హిందూదేశపు రైతులగోల ఎవరికేం బట్టింది?

* * *

శిస్తు రిమీషన్ను గూర్చి మద్రాసు శాసనసభలో చర్చవస్తే ఆయాజిల్లాల ప్రతినిధులు అక్కడక్కడి పరిస్థితులగూర్చి చెప్తూఉంటే నెల్లూరు జిల్లా ప్రతినిధులేమయ్యా నోరు మెదపక పోవడం? ఒకరిపరికే స్వస్థస్థానంలో ఉన్నారు కాబట్టి వారి లేదెవుగోడవలే గాని ఇతరులోకి సంబంధం లేదను కొంటాం (ఎలెక్షను విషయాలు తప్ప) కొవ్వూరు రైతు ప్రతినిధులైన కుమారరాజా సాహెబులవారు నోరుమెదిపి ఒక్కముక్కైనా చెప్పక పోవడానికి కారణమేమైనా ఉండాలంటే నిజంగా రైతు ప్రతినిధులు కాక పోవడమే! అంగీకరించు పరం కారణం గాదా?

* * *

వెంకటగిరి దివానుగారు వచ్చి 6 నెలలైనా ప్రాచీనాలు పర్యటించడానికే సరిపోయింది. 860 గ్రామాల గోడుమారేనాన్నాడు? దివానుగారు తాను ఏంచెయ్యాలనుకున్నది కొంచెం కార్యక్రమం ప్రకటిస్తే పెరుగుం సమయం మైనా రైతులు ఓపికపడతారు. తేకొంతే పడేవాం పారంగం అన్నట్లున్నది.

## జమీన్ గ్రామాధికార్లు ఎస్టేటు పని విధిగా చేయవలయునా?

తహశీలుదారువారి తాకీదు.

"ఎ/13679_34. నెల్లూరు తాలూకా ఆఫీసు.

జమీందారీ యావన్మంది గ్రామ కరణములకు మునసబులకు.

మీరు గ్రామ లెఖల మ్యాన్యుయల్ లో నమూను చేయబడిన ప్రకారం లెఖలు వ్రాయవలసినదే కాని జమీన్ దారు అధికారుల వుత్తర్వుల ప్రకారం, లెఖలు వ్రాయనవసరము లేదనియు, గ్రామ మునసబులు ప్రొప్రయిటరుకు రావలసిన శిస్తులు వగైరా వసూల్ చేయవలసిన అవసరము లేదనియు శ్రీ జిల్లాకలెక్టరువారు బి. పి. నెం 1577 ను తే 19-5-1931 ననుసరించి యుత్తర్వుచేసి వున్నారుగాన, మీకు తెల్పడమైనది. అయితే ప్రొప్రయిటరు గారు చెప్పినపనులు చేయుటకు యేలాటి ఆక్షేపణ లేదని తెల్పుకొనేది.

తే 16-8-1934 ది తహసీలుదార్."

నెల్లూరు.

పై యుత్తర్వులు అన్ని తాలూకాల తహసీల్దార్లకు వచ్చియుండగా, వెంకటగిరి డిప్యూటీతహసీల్దారు గారిగు మణ్యంఖం మొదలి యారుగారు పై యుత్తర్వును బయలు పరచక, కరణములకు, మునసబులకు, జమీన్ దారి తోపెక్కన్నె దగ్గరకు వచ్చింది, వసూలు పనులు ఖండితముగ చేయవలసినది అని తాకీదులను పంపియున్నారు. పోయిన సంవత్సరము కొంతమంది కరణములను పిలిపించి, రాజాగారు కోరిన పాడుబడి లెఖలు ఇచ్చి తీరవలయు ననియు యుత్తర్వులు జారీచేయున్నారు. గనుక, శ్రీ నెల్లూరు జిల్లా కలెక్టరుగారు, మణ్యంఖం మొదలియారుగారి చర్యను విచారించవలెనని ప్రార్థించుచున్నాము.

పాలిచర్ల వెంకటసుబ్బయ్య,
పాలచర్ల గ్రామకరణం.

## రాయలసీమలో కరువు.

రాయలసీమలోని కరువు పరిస్థితులను విశదపరచుచు, గవర్నమెంటువారు వెంటనే ప్రారంభించవలసిన మార్గములను సూచించుచు కడపజిల్లా శాసన సభ్యులగు శ్రీ. కోటిరెడ్డిగారొక విస్తృతమైన విజ్ఞాపనను మద్రాసు ప్రభుత్వపు రెవిన్యూ మెంబరుగారికి పంపుకొనిరి.

## గుండాల వెంకటసుబ్బారెడ్డి

బంగారు వెండినగల వ్యాపారం,

స్థాపితము (1918.)

చిన్నబజారు నెల్లూరు.

బంగారు వెండి నగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. కావలసిన ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల పేరు కెంపులములతో నగలు తయారుచేసి యివ్వబడును.

## స్టౌ బీడి




ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

## నేషనల్ యిండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

బోనస్ సంవత్సరము 1934.

నేషనల్ యిండియన్ అనగా క్లైములను త్వరగా పరిష్కరించుట యని తాత్పర్యము.

మద్రాసు గవర్నమెంటు యొక్క చీఫ్ మినిస్టరుగారగు (డాక్టర్ సుబ్బరాయన్, ఎం.ఎల్.సి.) గారేమి వ్రాయుచున్నారో చూడుడు.

"నా కుమారునికి 21 సంవత్సరముల వయస్సు వచ్చునరికి భీమా మొత్తము నిచ్చు షరతులతో ఒక పాలసీ తీసుకొంటిని. ది నేషనల్ ఇండియన్ యిన్సూరెన్సు కంపెనీవారు సదరు క్లైమును అతిశీఘ్రముగా చెల్లిచిరి. కంపెనీ చాల సుస్థిరముగా నున్నదని ధృడపరచుటకు చాల సంతోషముగా నున్నది. ఇండియన్ ఇన్సూరెన్సు కంపెనీకి సర్వవిధముల భారతీయ ప్రజలు ప్రోత్సాహ మొసంగవలెను. మార్టిన్ అండ్ కంపెనీవారు, యీ కంపెనీకి మేనేజింగు ఏజంట్లుగా నుండుటయే కంపెనీ సుస్థిరముగా నున్నదనుటకు ప్రబల నిదర్శనము. ఎందువల్లననగా, సర్ రాజేంద్రనాథ ముఖర్జీగారు, భారత వర్తక ప్రముఖులలో అగ్రగణ్యులు. పెట్టుబడి దారులకు వీరి తోడ్పాటు నిస్సందేహమయిన సూచిగా నుండగలదు.

(సం) పి. సుబ్బరాయన్, జమీందార్ ఆఫ్ కుమారమంగలం

సరసమైన షరతులపై ప్రాతినిధ్యములేని తావులందు ఆర్గనైజర్లు, ఏజంట్లు కావలెను.

వివరములకు:—

మల్లవరపు రామారావు,
ఆర్గనైజింగు యిన్స్పెక్టరు,
అత్తిగోట అగ్రహారం, నెల్లూరు.

టి. వి. రాఘవయ్య,
స్వదేశీ సంస్థానములతో కూడిన మద్రాసురాష్ట్రమునకు కార్యదర్శి,
పో. బా. 150., మద్రాసు.

పండిత డి. గోపాలాచార్యులువారి

## జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతను, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వములను కలుగజేసి, నూతనశక్తి, ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3—4—0.
చిన్న సీసా రు 1—12—0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోస్టుబాక్సు నెం 287, మద్రాసు

## సనాతన ఆయుర్వేద ఫార్మసి, నాయుడుపేట.

(1) గనేరియా మిక్చర్:—౭ దినములలో గ్యారంటీగా కుదుర్చును. వెల. 1—0—0

(2) జ్వరకేసరి:—అన్నివిధములైన జ్వరములను నమ్మకముగాపోగొట్టును ,, 1—12—6

(3) గృహసంజీవిని:—పైపూతకు, లోనికి పుచ్చుకొనుటకు పనికి వచ్చును. అనేకవ్యాధుల నివారించును. ,, 0—10—0

(4) నైట్ పిల్స్:—సుఖవిరోచనకారి, మలబద్ధకమును పోగొట్టును. ,, 0—2—6

(5) గోరోచన మాత్రలు:—బిడ్డలకువచ్చు అన్నిజబ్బులకు వాడ తగినసంజీవిని ప్యాకెటు ,, 0—2—6

పోస్టేజి ప్రత్యేకము:—వాడవలసిన విధానము మందుతో పంపబడును.

ఏజంట్లు కావలెను. మంచికమీషన్ యివ్వబడును.

ఆర్. ముద్దుకృష్ణయ్య, ఆయుర్వేద డాక్టరు,
నాయుడుపేట, నెల్లూరు జిల్లా.

## గౌసియాధాతుపుష్టి మాత్రలు

బలవర్ధక ఔషధములలో మిక్కిలి శ్రేష్టమైనది. అమోఘ వీర్యములగు మూలికలచేతను, లోహములచేతను ప్రశస్తములైన ఓషధితరులచేతను తయారుచేయబడిన ఔషధరాజము. ఇయ్యది రక్తమును వృద్ధిపరచి నరములకు పటుత్వము నిచ్చును. రతియందు శీఘ్రస్ఖలనమును మాన్పును. పలుచబడిన ఇంద్రియమును గట్టిపరచుటలో దీనికి సాటియైనది మరియొకటిలేదు. ధాతుపుష్టి కలిగించును. దీనిని సేవించిన పురుషులకు ఆనందమును స్త్రీలకు ప్రీతియును కలుగును. వీర్యస్తంభనమునుకోరు పురుషులు ఉదయము సాయంత్రము భోజనమునకు ముందు ఒక్కొక్క మాత్రను సేవించిన యెడల చెప్పినంతపని చేయును.

6 మాత్రలుగల సీసా 1—4—0.

సయ్యద్ గౌస్ మొహియ్యుద్దీన్ ఖాదర్,
యూనాని మెడికల్‌హాలు, నెల్లూరు.

డాక్టరు యం. రామయ్యగారి

## క్షయధు సంజీవి.

పంజా (డ్రాప్సి), తిమ్మెరలు (బెరిబెరి), చచ్చు (పెరాలటిక్ షకవ్ మన్సు) వ్యాధులు, హస్తపాదాది అంగములుగాని, ఉదర హృదయ, మూత్రపిండాది, మర్మస్థానాశ్రితమై, అనేక ఉపద్రవ సహితమైనను, పురాతనమైనను, నవీనమైనను ౭ మోతాదులకే గుణమునిచ్చును. ప్రథమ మోతాదు సేవించిన దాది మలమూత్రబద్ధముల మాన్పి, మూత్ర స్వేదము లధికపరచి ఆయాసము, హృత్ చలన శోషము హృదయ వేదనలు అజీర్ణమునతొలగించి, అన్నహితము, జీర్ణశక్తిని, నిద్రను అధికపరచి, దోషసామ్యమును, పంచిరక్తమును వృద్ధిపరచి ఒకవారము రోజులకే, పంజా, తిమ్మెరలును, మంత్రమువలె తగ్గించును. 4 వారములలో పూర్ణారోగ్యమును చేకూర్చును.

జ్ఞాపిక. గాలిలనందు, పాలమందు, గోంగూరమందు వలె తాత్కాలికముగా తగ్గి మరల వచ్చునటువంటిదిగాదు.

క్రయము:— 1 వారం ఔషధం రూ 8—4—0
4 వారముల ,, ,, 12—0—0

వలయువారు:... డాక్టరు యం. కృష్ణయ్య,
భారత ఆయుర్వేద ఫార్మసి,
నవాబుపేట, నెల్లూరు.


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రినాయుడు. జమీన్ రైతు ప్రెస్, గాంధీనగరం, నెల్లూరు.